RNI NO.APTEL/2006/18110

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక

నిజామాబాద్ | సంపుటి : 20 | సంచిక : 277 | పబ్లిషర్ : కొక్కు రవికుమార్ | ఆదివారం 23 - 8 - 2026 | పేజీలు : 4 | వెల : రూ. 1 - 00

### అవినీతి ఆరోపణల నేపథ్యంలో.. ఐఏఎస్ అధికారి అదృశ్యం

బెంగళూరు: అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఒక ఐఏఎస్ అధికారి అదృశ్యమయ్యారు. చివరిసారిగా విమానాశ్రయంలో ఆయన ఆచూకీ లభించినట్లు సమాచారం. అయితే ఆ అధికారి కుటుంబ సభ్యులు లేదా ఇతరుల నుంచి దీనిపై ఫిర్యాదు అందలేదని ప్రభుత్వం పేర్కొంది. కర్ణాటకకు చెందిన ఐఏఎస్ అధికారి జ్ఞానేంద్ర కుమార్ గంగ్వార్ అదృశ్యమయ్యారు. ఆగస్ట్ 20 నుంచి ఆయన ఎవరికీ అందుబాటులో లేరు.

### గ్రీన్‌కార్డు కోసం కొత్త దరఖాస్తు ఫారం

వాషింగ్టన్: అమెరికా గ్రీన్‌కార్డు కోసం కొత్త దరఖాస్తు ఫారం వచ్చే నెల నుంచి అమల్లోకి వస్తుందని యునైటెడ్ స్టేట్స్ సిటిజన్‌షిప్, ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్(యూఎస్‌సీఐఎస్) ప్రకటించింది. పాత వెర్షన్‌లను ఉపయోగించి చేసిన దరఖాస్తులను సెప్టెంబర్ 18 తర్వాత తిరస్కరించనున్నట్లు వెల్లడించింది. శాశ్వత నివాసాన్ని నమో దు చేసుకోవడానికి లేదా హోదాను మార్చుకోవడానికి ఉద్దేశించిన కొత్త ఫారం ఐ--485 అమల్లోకి రానున్నట్లు తెలిపింది.

# 22ఎ పేరుతో భూ దందా?

## రేవంత్ సర్కార్‌పై హరీష్ రావు తీవ్ర ఆరోపణలు



**హైదరాబాద్,ఆగస్టు 22:**బోడుప్పల్ పరిధిలోని తిరుమల మెడోస్, లక్ష్మీ గణపతి కాలనీ, హేమానగర్ కాలనీలకు చెందిన వందలాది మంది బాధితులు హరీష్ రావును కలిసి తమ ఆవేదనను పంచుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, సర్వే నంబర్ 215, 215 పార్ట్‌లలో గత 30 ఏళ్లుగా ఎలాంటి వివాదాలు లేకుండా సుమారు 1,500 కుటుంబాలు ప్రశాంతంగా జీవిస్తున్నాయని తెలిపారు. అయితే, ఈ ఇళ్లను రాత్రికి రాత్రే కాంగ్రెస్ ప్రభుత్వం అర్బన్ ల్యాండ్ సీలింగ్ కింద 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. అత్యవసర కష్టాల్లో ఇళ్లను అమ్ముకుందామని రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వెళ్లినప్పుడు ఆస్తులు నిషేధిత జాబితాలో ఉన్నాయని తెలియడంతో ప్రజలు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ అయిన ఆస్తులను అడ్డుపెట్టుకుని ప్రజలపై ఒత్తిడి తెచ్చి 30 శాతం కమీషన్లు దండుకునేందుకే ప్రభుత్వం ఇలాంటి కృత్రిమ వివాదాలు సృష్టిస్తోందని హరీష్ రావు విమర్శించారు. దశాబ్దాలుగా నివాసముంటున్న ప్రజలకు 22ఎ భయం చూపిస్తూ, బినామీలతో సెటిల్మెంట్లు చేసుకునే దందాకు తెరలేపారని ఆయన ధ్వజమెత్తారు. బోడుప్పల్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బాధితులెవరూ అధైర్యపడవద్దని, ఈ వసూళ్ల సర్కార్ మెడలు వంచైనా బాధితుల ఆస్తులను కాపాడే బాధ్యతను బీఆర్ఎస్ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. మాటలు పక్కనబెట్టి, తక్షణమే ఆయా కాలనీలను 22ఎ నిషేధిత జాబితా నుంచి తొలగించి ప్రజలకు న్యాయం చేయాలని, లేకపోతే బాధితుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# అక్రమ నిర్మాణాలపై ఎవరినీ ఉపేక్షించం : రంగనాథ్



హైదరాబాద్,ఆగస్టు 22 : గచ్చిబౌలిలోని అంజయ్యనగర్‌లో ఏడంతస్తుల భవనం కూలింది. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందగా మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ ఘటన విషయం తెలియడంతో అక్కడకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ చేరుకుని ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. అంజయ్యనగర్‌లోని అక్రమ నిర్మాణాలన్నీ తొలగిస్తామని స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాలపైఎవరినీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఘటనాస్థలి పక్కన భవనాల వారు ఖాళీ చేసి వెళ్లాలని రంగనాథ్ ఆదేశించారు. అలాగే, ఈఘటన గురించి సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన మాట్లాడారు. గతంలోనే ఈనిర్మాణాలపై తమకు ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. నాలుగు నెలల క్రితమే ఈ నిర్మాణ పనులను ఆపేసి, సీజ్ చేశామని వెల్లడించారు. మళ్లీ నిన్న వర్క్ మొదలుపెట్టారని చెప్పారు. ఈరోజు నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమయ్యామని అన్నారు.

ఈలోపు ఈ ప్రమాదం చోటు చేసుకుందని చెప్పారు. ఈ నాలాను ఆక్రమించి నిర్మాణలు చేస్తున్నారన్నారు. ఈ బిల్డింగ్ చుట్టూ చాలా అక్రమ నిర్మాణాలు ఉన్నాయని అన్నారు. హాస్టల్ బిల్డింగ్ కోసం ఈ నిర్మాణాన్ని చేపట్టారని తెలిపారు. అలాగే, 7౦పెంట్‌హౌస్ కోసం నిర్మాణం చేస్తున్నాడని అన్నారు. భవన బిల్డింగ్ యజమాని ఇంకా అందుబాటులోకి రాలేదని సృజన చెప్పారు

# రాహుల్ గాంధీ పూణె టూర్‌కు ముందు ఉద్రిక్తతలు



**న్యూఢిల్లీ,ఆగస్టు 22:**కాంగ్రెస్ అగ్ర నేత, ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పూణె పర్యటనకు ముందు తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. రాహుల్ గాంధీశనివారం సాయంత్రం పూణెలో విద్యార్థులతో 'ఛాత్రోన్ కీ గూంజ్' పేరుతో ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంది. ఈ నేపథ్యంలో శుక్రవారం అర్ధరాత్రి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, పూణె హాస్టల్ క్యాంపస్‌లో ఏబీవీపీ, ఎన్ఎస్‌యూఐ సభ్యుల మధ్య ఘర్షణ జరిగింది. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి 50 మందికి పైగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. ఉద్రిక్తతలు తలెత్తకుండా భారీగా పోలీసులు మోహరించారు. రాహుల్ గాంధీ 'ఛాత్రోన్ కీగూంజ్' కార్యక్రమానికి విద్యార్థులను ఆహ్వానించేందుకు ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు వివిధ కళాశాలల క్యాంపస్‌లను సందర్శించినట్లు సమాచా రం. అయితే ఈ కార్యక్రమానికి మద్దతు ఇస్తున్న ఇద్దరు విద్యార్థినులను ఏబీవీపీ సభ్యులు బెదిరించి హాస్టల్‌లో నిర్బంధించారని ఎన్ఎస్‌యూఐ ఆరోపించింది. విద్యార్థినులను విడిపించేందుకు తాము క్యాంపస్‌లోకి వెళ్లామని ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు తెలిపారు. ఈ క్రమంలో పోలీసులు తమపై లాఠీచార్జ్ చేశారని ఆరోపించారు. మరోవైపు ఏబీవీపీసభ్యులు మాత్రం ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ కార్యక ర్తలు హాస్టల్ విద్యార్థులపై ఒత్తిడి తెచ్చి రాహుల్ గాంధీకార్యక్రమానికి హాజరయ్యేలా చేస్తున్నారని ఆరోపించారు. ఈవివాదం చివరకు ఘర్షణకు దారితీసినట్లు తెలుస్తోంది. ఘర్షణలో పలువురు కార్యకర్తలు గాయపడటంతో వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.

# యోగి, అఖిలేష్ సహా 52 మందికి బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు..

## యూపీ ఎన్నికలకు ముందు కీలక భద్రతా చర్యలు..




**లక్నో,ఆగస్టు 22:** ఉత్తరప్రదేశ్‌లో 2027 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ నాయకుల భద్రతను ప్రభుత్వం మరింత కట్టుదిట్టం చేసింది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, బీఎస్పీ అధినేత్రి మాయావతితో సహా మొత్తం 52 మంది నేతలకు బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు అందించినట్లు జాతీయ మీడియా వెల్లడించింది. 2027 యూపీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు భద్రతా ఏర్పాట్లలో భాగంగానే ఈచర్య చేపట్టినట్లు తెలిపింది బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు అందుకున్న వారిలో యోగి ఆదిత్యనాథ్, అఖిలేష్ యాదవ్, మాయావతితో పాటు రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు,ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖ రాజకీయ నాయకులు ఉన్నారు.

మొత్తం11మంది రాష్ట్రమంత్రులు కూడా ఈజాబితాలో ఉన్నారు. భద్రతా అవసరాల సమీక్ష అనంతరం ఈనిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లను రెండు దశల్లో అందించినట్లు తెలుస్తోంది. కాగా,ఈఒక్కో బుల్లెట్ ప్రూఫ్‌జాకెట్ విలువ రూ. 10 లక్షలని సమాచారం. 2027లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండడంతో భారీ బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్‌షోలు వంటి కార్యక్రమాల్లో ప్రముఖ నేతలు పెద్ద సంఖ్యలో ప్రజలను కలుసుకోనున్నారు.


ఈనేపథ్యంలో రాజకీయ నాయకుల భద్రతపై యూపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. అయితే 52 మంది నేతలకు బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లుఇవ్వడానికి ఏదైనానిర్దిష్టదాడి ముప్పు లేదాప్రత్యేక నిఘాస మాచారం కారణమా అన్నది అధికారికంగా వెల్లడించలేదు.

# విద్యుత్ రంగంలో సరికొత్త టెక్నాలజీ.. నెక్లెస్ రోడ్‌లో పవర్ ఎగ్జిబిషన్ ప్రారంభం




**హైదరాబాద్, ఆగస్టు 22:**
నగరంలోని నెక్లెస్ రోడ్‌లో పీపుల్స్ ప్లాజాలో పవర్ ఎగ్జిబిషన్--2026 ఘనంగా ప్రారంభమైంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. మూడు రోజుల పాటు కొనసా గనున్న విద్యుత్ రంగంలో అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికతలను ప్రదర్శిస్తున్నారు. ఈఎగ్జిబిషన్ ప్రధాన ఉద్దేశంగా ఉంది. ఎగ్జిబిషన్‌లో విద్యుత్ భద్రతా చర్యలు,పునరు త్పాదకఇంధన వనరులకు సంబంధించిన ప్రత్యేక ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. వంటి నూతన సాంకేతికతలపై సం దర్శకులకు అవగాహనకల్పిస్తున్నారు. విద్యుత్ రంగంలో వస్తున్న మార్పులు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధిచెందుతున్న టెక్నాలజీలను ప్రజలు ప్రత్యక్షంగా తెలుసుకునేలా ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నారు.

# సెప్టెంబర్ 1 నుంచి విమానాశ్రయాల్లో కొత్త రూల్..!




**న్యూఢిల్లీ,ఆగస్టు 22:**విదేశాలకు ప్రయాణించే భారతీయులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. విమానాశ్రయాల్లో ఇమ్మిగ్రేషన్ ప్రక్రియను మరింత సరళతరం చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. 2026 సెప్టెంబర్ 1 నుంచి అంతర్జాతీయ ప్రయాణికులు ఇమ్మిగ్రేషన్ కౌంటర్ల వద్ద భౌతిక (ఫిజికల్) బోర్డింగ్ పాసులను సమర్పించాల్సిన అవసరంలేదని స్పష్టం చేసింది. నూతన నిబంధనల ప్రకారం, ప్రయాణికులు తమ డిజిటల్ లేదా ఈ-బోర్డింగ్ పాస్‌లను చూపించి ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్ పొందవచ్చు. ఇప్పటి వరకు అమల్లో ఉన్న బోర్డింగ్ పాస్‌లపై ముద్రలు (స్టాంపింగ్) వేసే పద్ధతికి స్వస్తి పలకనున్నట్లు బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ ప్రకటించింది. ఒకవేళ ప్రయాణికుల వద్ద భౌతిక బోర్డింగ్ పాస్‌లు ఉన్నప్పటికీ వాటిని అనుమతిస్తారు, కానీ వాటిపై ఎలాంటి స్టాంపులు వేయరు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో ఈ మార్పు అమల్లోకి రానుందని ఢిల్లీలోని ఫారెనర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ (ఎఫ్ఆర్ఆర్ఓ) ఒక అంతర్గత నోట్‌లో ధృవీకరించింది. ప్రస్తుత స్టాంపింగ్ విధానం వల్ల ప్రయాణికులు అసౌకర్యానికి గురికావడంతో పాటు, అప్పుడప్పుడు ముద్రలు వేయడంలో పొరపాట్లు జరుగుతున్నాయని బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ గుర్తించింది. ఈ ఇబ్బందులను అధిగమించి, ప్రయాణాన్ని మరింత సులభతరం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

ఈ కొత్త నిబంధనపై విమానాశ్రయ యాజమాన్యాలు, సీఐఎస్‌ఎఫ్ సిబ్బందికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ అన్ని భాగస్వామ్య పక్షాలను ఆదేశించింది. సెప్టెంబర్ 1 నుంచి ఈ ప్రక్రియ ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.

## రాకెట్ల తయారీకి ఇస్రో గుడ్‌బై..

# ప్రైవేట్ రంగానికి కీలక బాధ్యతలు!



**హైదరాబాద్,ఆగస్టు 22:**భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లో కీలకమార్పులు చోటుచేసుకోనున్నాయి. ఇకపై లాంచ్ వెహికల్స్ తయారీ,సాధారణ శాటిలైట్ల తయారీ వంటి కార్యకలాపాల నుంచి ఇస్రో క్రమంగా తప్పుకోనుంది. ఈ బాధ్యతలను ప్రైవేట్ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలకు అప్పగించనుంది. ఇస్రో పరిశోధన, అత్యాధునిక సాంకేతికత అభివృద్ధి, శాస్త్రీయ ప్రయోగాలు, ప్రత్యేక మిషన్లపై మరింత దృష్టి పెట్టనుంది. బిజినెస్ టుడే నిర్వహించిన ఇండియా ఏ 100 ఎకానమీ సమ్మిట్‌లో ఇన్‌స్పేస్ చైర్మన్ డాక్టర్ పవన్ గోయెంకా ఈ విషయాన్ని వెల్లడించారు. "ఇస్రో ఇకపై ఎలాంటి లాంచ్ వెహికల్స్‌ను తయారు చేయదు. వాటి తయారీని ప్రైవేట్ రంగం లేదా ప్రభుత్వ రంగ సంస్థలు చేపడతాయి" అని ఆయన తెలిపారు. ఈ మార్పు ఇప్పటికే ప్రారంభమైంది. చిన్న ఉపగ్రహాలను ప్రయోగించే స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్‌వీ) సాంకేతికత, ఉత్పత్తి హక్కులను బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)కు బదిలీ చేశారు. తదుపరి దశలో భారత్ ప్రధాన రాకెట్లైన పీఎస్ఎల్‌వీ (పీఎస్ఎల్‌వీ), ఎల్‌వీఎం-3 (ఎల్‌వీఎం3) సాంకేతికత, తయారీ కూడా ప్రైవేట్ రంగానికి బదిలీ చేసే దిశగా చర్యలు సాగుతున్నా యి. అయితే ఈసారి ప్రభుత్వ రంగ సంస్థలకు బదులుగా ప్రైవేట్ పరిశ్రమలకే అవకాశం కల్పించనున్నట్లు గోయెంకా తెలిపారు. ఇకపై ఇస్రో ఒక తయారీ సంస్థగా కాకుండా ప్రధానంగా పరిశోధన, అభివృద్ధి సంస్థగా పనిచేయనుంది. కొత్త సాంకేతికతలు, శాస్త్రీయ మిషన్లు, ప్రత్యేక ఉపగ్రహాలు, అధునాతన అంతరిక్ష మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి సారించనుంది. ఒక సాంకేతికత అభివృద్ధి చెంది వాణిజ్యపరంగా వినియోగించేందుకు సిద్ధమైన తర్వాత దానిని ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేస్తామని గోయెంకా చెప్పారు. ఇప్పటివరకు ఇస్రోకు చెందిన 120 సాంకేతికతలను ప్రైవేట్ రంగానికి బదిలీ చేసినట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వం నిర్మిస్తున్న కొత్త లాంచ్ సెంటర్ నిర్వహణ బాధ్యతలను కూడా ప్రైవేట్ రంగానికి అప్పగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనికి సంబంధించిన ఆపరేటర్‌ను వచ్చే నాలుగు లేదా ఐదు నెలల్లో ఖరారు చేసే అవకాశం ఉందని గోయెంకా తెలిపారు.

భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థను ప్రస్తుతం ఉన్న సుమారు 8 బిలియన్ డాలర్ల నుంచి 2033 నాటికి 44 బిలియన్ డాలర్లకు పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే ప్రభుత్వ డిమాండ్, అంతరిక్ష సాంకేతికతను ఇతర రంగాల్లో విస్తృతంగా వినియోగించడం, అంతర్జాతీయ మార్కెట్లలో భారత సంస్థల విస్తరణ కీలకమని గోయెంకా చెప్పారు. ప్రభుత్వం ప్రధాన కస్టమర్‌గా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.

# వెలిగొండ నిర్వాసితులకు రూ.250 కోట్ల పరిహారం..

## ఆగస్టు 31న ప్రాజెక్టు ప్రారంభం



**అమరావతి,ఆగస్టు 22:**దశాబ్దాల నాటి వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు అండగా నిలుస్తూ కూటమి ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. సీఎం చంద్రబాబు నాయుడు మూడో విడత పునరావాస, పునర్నిర్మాణ (ఆర్ అండ్ ఆర్) ప్యాకేజీ కింద రూ. 250 కోట్ల చెక్కును నిర్వాసిత కుటుంబాలకు అందించారు. ఈ నెల31న వెలిగొండ ప్రాజెక్టు తొలి దశను ప్రారంభించనున్నట్లు ఈ సందర్భంగా ఆయన చారిత్రక ప్రకటన చేశారు. దీంతో ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజల 30 ఏళ్ల కల సాకారం కానుంది. ఇప్పటికే రెండు విడతల్లో పరిహారం అందించిన ప్రభుత్వం, తాజాగా మూడో విడతలో 2,027 కుటుంబాలకు రూ. 250 కోట్లు పంపిణీ చేసింది. దీంతో ఇప్పటివరకు మొత్తం 6,206 నిర్వాసిత కుటుంబాలకు రూ. 768 కోట్ల మేర పరిహారం అందినట్లయింది. ప్రాజెక్టుకు సంబంధించి ఆర్ అండ్ ఆర్ పనులు 85 శాతం పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి నిర్వాసితులకు న్యాయం చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఈచర్యలు స్పష్టం చేస్తున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. అసాధ్యమను కున్న ప్రాజెక్టును సుసాధ్యం చేసి చూపిస్తున్నామన్నారు."1996లో నేను శిలాఫలకం వేసిన ఈ ప్రాజెక్టును 2026లో ప్రారంభించుకోవడం నా అదృష్టం.గత రెండేళ్లలో రూ. 2,250 కోట్లు ఖర్చు చేసి పనులను వేగవంతం చేశాం. ఎన్టీఆర్ ప్రారంభించిన అనేక ప్రాజెక్టులను పూర్తి చేసే అవకాశం నాకు దక్కింది" అనిఆయన గుర్తు చేసుకున్నారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో 50 శాతం లోటు వర్షపాతం ఉందని, శ్రీశైలం, నాగార్జున సాగర్‌లకు నీళ్లురాని క్లిష్ట పరిస్థితుల్లోనూ వెలిగొండకు నీరివ్వాలనే సంకల్పంతో పనిచేస్తున్నామని చంద్రబాబు వివరించారు. "2019లో మేం అధికారంలోకి వచ్చి ఉంటే 2021 నాటికే ఈ ప్రాజెక్టు పూర్తయ్యేది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం, డ్రామాల వల్లే ఇంత జాప్యం జరిగింది" అని ఆయన విమర్శించారు. పోలవరం పూర్తి చేసి కృష్ణా డెల్టాకు నీరందించి, శ్రీశైలంలో నీటిని పొదుపు చేయడం ద్వారా ప్రకాశం, నెల్లూరు, కడప, రాయలసీమ ప్రాంతాలకు నీరివ్వవచ్చని సీఎం తెలిపారు. దేశంలో నీటి భద్రత సాధించేందుకు గంగా-గోదావరి-కావేరి నదుల అనుసంధానం చేయాలని సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదించినట్లు వెల్లడించారు.పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. సెప్టెంబరులో హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన చేస్తామన్నారు. గత పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దెబ్బతీసినా, 'సూపర్ సిక్స్' వంటి పథకాలను అమలు చేస్తూనే ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మంచి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తించాలని ఆయన కోరారు.

# సంపాదకీయం

## అరేబియా తీరాన ఆధ్యాత్మిక అజేయ దీప్తి...

అరేబియా సముద్ర అలలతో నిత్యం మ్రోగిపోతూ, భారతీయ ఆధ్యాత్మిక చైతన్యానికి శాశ్వత చిహ్నంగా నిలిచిన గుజరాత్ రాష్ట్రంలోని ప్రభాస్ పటణం సోమనాథ్ క్షేత్రం దేశ చరిత్రలో ఒక విశిష్ట స్థానాన్ని సంపాదించుకుంది. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఆద్య జ్యోతిర్లింగంగా పూజలందుకుంటున్న సోమనాథ్ ఆలయం కేవలం భక్తి క్షేత్రం మాత్రమే కాదు; అది భారతీయుల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక పునరుజ్జీవనానికి, నాగరికత సహనశక్తికి ప్రతీక. ఎన్నో విదేశీ దండయాత్రలు, దోపిడీలు, విధ్వంసాలు ఎదురైనా తిరిగి తిరిగి లేచి నిలబడిన ఈ దేవాలయం భారతదేశ చరిత్రలో "అజేయ ఆధ్యాత్మిక శక్తి"గా గుర్తింపు పొందింది. స్వాతంత్ర్యానంతరం ఈ ఆలయ పునర్నిర్మాణాన్ని దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ ప్రారంభించడం, ఇప్పుడు 75 సంవత్సరాల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ ఆలయాన్ని సందర్శించడం మరోసారి సోమనాథ్‌ను జాతీయ చర్చాంశంగా మార్చింది. సోమనాథ్ ఆలయ చరిత్ర పురాణ కాలం నుంచి ప్రారంభమవుతుంది. చంద్రుడు తన అత్తమామ అయిన దక్ష ప్రజాపతి శాపంతో కాంతిని కోల్పోయినప్పుడు ఈ క్షేత్రంలో పరమశివుని ఆరాధించి శాప విమోచనం పొందాడని శివ పురాణం, స్కాంద పురాణం, భాగవతం వంటి గ్రంథాలు వివరిస్తున్నాయి. "సోముడు" అంటే చంద్రుడు, "నాథుడు" అంటే పరమేశ్వరుడు. అందుకే ఈ క్షేత్రానికి "సోమనాథ్" అనే పేరు వచ్చింది. హిందూ సంప్రదాయంలో ఈ క్షేత్రానికి అత్యంత పవిత్ర స్థానం ఉంది. చరిత్రకారుల అంచనాల ప్రకారం సోమనాథ్ ఆలయం తొలి నిర్మాణం ప్రాచీన భారత కాలానికే చెందుతుంది. అనంతరం మౌర్యులు, చాళుక్యులు, ప్రతిహారులు, సోలంకీ రాజులు ఆలయాన్ని విస్తరించి మహత్తర శిల్పకళా సంపదగా తీర్చిదిద్దారు.

సోమనాథ్ ఆలయం చరిత్రను పరిశీలిస్తే అది విదేశీ దండయాత్రలకు ప్రతిఘటించిన భారతీయ ఆత్మగౌరవ చరిత్రగా కనిపిస్తుంది. క్రీస్తు శకం 1025లో గజనీ మహ్మద్ భారీ సైన్యంతో సోమనాథ్‌పై దాడి చేసి ఆలయాన్ని ధ్వంసం చేశాడు. చరిత్రకారుల వివరాల ప్రకారం ఆలయంలో అపారమైన బంగారం, వెండి, రత్నాలు, వజ్రాలు నిల్వ ఉండేవి. గజనీ దాదాపు వేలాది ఒంటెలపై సంపదను తరలించాడని పాత వృత్తాంతాలు పేర్కొంటాయి. అయితే ఆలయం పూర్తిగా నశించలేదు. కొద్ది కాలానికే భక్తులు, స్థానిక రాజులు మళ్లీ పునర్నిర్మాణం చేపట్టారు. తర్వాత అల్లావుద్దీన్ ఖిల్జీ సేనాధిపతులు, మొఘల్ దండయాత్రలు, చివరకు ఔరంగజేబు కాలంలో కూడా ఆలయం విధ్వంసానికి గురైంది. అయినప్పటికీ ప్రతి సారి సోమనాథ్ తిరిగి నిలిచింది. ఇదే ఈ క్షేత్ర విశిష్టత. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశ రాజకీయ, సాంస్కృతిక చరిత్రలో సోమనాథ్ పునర్నిర్మాణం ఒక మహత్తర ఘట్టంగా నిలిచింది. దేశ సమైక్యతకు శిల్పిగా పేరుపొందిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ 1947లో జూనాగఢ్ సంస్థానం భారతదేశంలో విలీనం అయిన తర్వాత సోమనాథ్‌ను సందర్శించారు. అప్పటికి ఆలయం శిథిలావస్థలో ఉండేది. ఆ దృశ్యాన్ని చూసిన పటేల్ "సోమనాథ్ పునర్నిర్మాణం భారత జాతీయ ఆత్మగౌరవానికి ప్రతీక కావాలి" అని ప్రకటించారు. ప్రభుత్వ నిధులతో కాకుండా ప్రజల విరాళాలతో ఆలయాన్ని నిర్మించాలని నిర్ణయించారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత, కేంద్ర మంత్రి కేఎం మున్షీ ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు. జామ్‌నగర్ మహారాజా దిగ్విజయ్ సింగ్ తదితరులు కూడా ఆర్థిక, పరిపాలనా సహకారం అందించారు. 1951 మే 11న సోమనాథ్ ఆలయంలో జ్యోతిర్లింగ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ స్వయంగా హాజరై ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంఘటన స్వాతంత్ర్యానంతర భారతదేశంలో అత్యంత చారిత్రక పరిణామంగా నిలిచింది. అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసినట్లు చరిత్రకారులు పేర్కొంటారు. లౌకికవాద దేశంలో రాష్ట్రపతి ఒక మతపరమైన కార్యక్రమంలో పాల్గొనడం సరికాదని ఆయన భావించినట్లు చెప్పబడింది. అయినప్పటికీ రాజేంద్ర ప్రసాద్ తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. "సోమనాథ్ పునర్నిర్మాణం కేవలం దేవాలయ నిర్మాణం కాదు; విదేశీ దండయాత్రలతో దెబ్బతిన్న భారతీయ ఆత్మవిశ్వాస పునరుద్ధరణ" అని ఆయన చారిత్రక ప్రసంగంలో పేర్కొన్నారు.

ఈ వ్యాఖ్యలు అప్పటి భారతీయ సమాజంలో గొప్ప చైతన్యాన్ని కలిగించాయి. ప్రస్తుతం ఉన్న సోమనాథ్ ఆలయం చాళుక్య శైలిలో అద్భుతంగా నిర్మించబడింది. ఆలయ శిఖరం సుమారు 155 అడుగుల ఎత్తులో నిలిచి దూరం నుంచే భక్తులను ఆకర్షిస్తుంది. శిఖరంపై ప్రతిష్ఠించిన కలశం బంగారు తేజస్సుతో మెరిసిపోతుంది. ఆలయ ధ్వజస్తంభం సుమారు 37 అడుగుల ఎత్తులో ఉంటుంది. సముద్రతీరాన నిలిచిన ఈ ఆలయం శిల్పకళా వైభవానికి, భారతీయ వాస్తు సంప్రదాయానికి అద్దం పడుతుంది. ఆలయ ప్రాంగణంలోని "బాణస్తంభం" ప్రత్యేక ప్రాధాన్యం పొందింది. ఈ స్తంభంపై "ఇక్కడి నుంచి దక్షిణ ధృవం వరకు మధ్యలో భూభాగం లేదు" అనే భావనతో సంస్కృత శాసనం చెక్కబడి ఉంది. భారతీయుల ప్రాచీన భౌగోళిక జ్ఞానానికి ఇది ఒక గొప్ప నిదర్శనంగా భావిస్తారు. గత కొన్ని దశాబ్దాలుగా సోమనాథ్ క్షేత్రం ఆధ్యాత్మిక కేంద్రంగా మాత్రమే కాకుండా ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా కూడా అభివృద్ధి చెందుతోంది. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ఆలయ పరిసరాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం లభించింది. మోదీ సోమనాథ్ ట్రస్ట్‌కు అధ్యక్షుడిగా కూడా వ్యవహరిస్తున్నారు. ఆలయ పరిసరాల్లో సముద్ర దర్శన్ మార్గం, విశాల యాత్రికుల వసతి గృహాలు, ఆధునిక భద్రతా వ్యవస్థలు, డిజిటల్ సేవలు, మ్యూజియం, ప్రదర్శన గ్యాలరీలు, సాంస్కృతిక కేంద్రాలు ఏర్పాటు చేశారు. సముద్ర తీరాన్ని అభివృద్ధి చేస్తూ "సముద్ర దర్శన్ పథ్" నిర్మించడం వల్ల యాత్రికులకు ప్రత్యేక అనుభూతి కలుగుతోంది. రాత్రి వేళల్లో ఆలయంలో నిర్వహించే లైట్ అండ్ సౌండ్ ప్రదర్శనలు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు సోమనాథ్‌ను సందర్శిస్తున్నారు. ముఖ్య పర్వదినాల్లో రోజుకు లక్ష మందికి పైగా భక్తులు దర్శనం చేసుకుంటున్నట్లు ట్రస్ట్ అంచనాలు చెబుతున్నాయి. రైల్వే, జాతీయ రహదారులు, సమీప విమానాశ్రయాల అభివృద్ధి వల్ల దేశ నలుమూలల నుంచి యాత్రికులు సులభంగా చేరుకుంటున్నారు.

పబ్లిషర్ : కొక్కు రవికుమార్

# జీహెచ్ఎంసీ విస్తరణతో.. రెవెన్యూ చట్టాలపై ప్రభావం!



ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్‌ని ఓఆర్ఆర్‌కు ఇవతల, అవతల ఉన్న వాటిని జీహెచ్ఎంసీలో కలుపుతూ, అసెంబ్లీ, గవర్నర్ ఆమోదంతో బిల్లు చట్టంగా మారింది. ఇందులో అత్యధిక విలువ గల భూములున్న 7 మున్సిపల్ కార్పొరేషన్స్ అయిన బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట్, బోడుప్పల్, పీర్జాదీగూడ, జవహర్‌నగర్, నిజాంపేట్.. 20 మున్సిపాలిటీలు అయిన ఆదిబట్ల, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయాంజాల్, మణికొండ, నార్సింగి, పెద్ద అంబర్ పేట్, తుక్కుగూడ, మేడ్చేల్, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, గుండ్ల పోచంపల్లి, తూకుంట, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్‌లు ఉన్నాయి. వ్యవసాయ భూములను, వ్యవసాయేతర పనులకు వినియోగించాలంటే దానికి కన్వర్షన్ ట్యాక్స్ కట్టాలి.. గతంలో అయితే నాలా చట్టం 1963, భూమి వినియోగాన్ని బట్టి అంటే, రెసిడెన్షియల్, ఇండస్ట్రీస్, కమర్షియల్ ట్యాక్స్ ప్రతీ సంవత్సరం వసూల్ చేసేవారు.. దానికి బదులుగా వన్ టైం ట్యాక్స్‌గా నాలా చట్టం-2006 రూపొందించడం, దాని ప్రకారం, వ్యవసాయ భూములను ఇతర వ్యవసాయేతరానికి వినియోగించాలంటే దానిని కన్వర్షన్ చేసుకోవడం తప్పనిసరి. దానికి చట్టం వచ్చిన మొదట్లో బేసిక్ వ్యాల్యూకు 9 శాతం కన్వర్షన్ ట్యాక్స్ వసూల్ చేసేవారు.. అందుకు చట్ట ప్రకారం సంబంధిత రెవెన్యూ డివిజినల్ అధికారికి కన్వర్షన్ ఉత్తర్వులు జారీ చేసేవారు. తర్వాత 9 శాతం నుండి 3 శాతానికి కుదించడం జరిగింది. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత జీవో నెం 147 తేదీ: 16/12/2020 నాడు చట్టంలో సెక్షన్ 4(1)కు కన్వర్షన్ ట్యాక్స్‌కు అమెండ్‌మెంట్ చేశారు.. దాని ప్రకారం, ఒకవేళ వ్యవసాయ భూములు జీహెచ్ఎంసీ పరిధిని దాటి ఉన్న భూములకు బేసిక్ వ్యాల్యూలో 3 శాతం ట్యాక్స్‌ని ఫిక్స్ చేయడం, మళ్లీ గత సంవత్సరం ఆగస్ట్ 2025లో పై ట్యాక్స్‌ని జీహెచ్ఎంసీ పరిధిలోని వాటికి 3 శాతం గాను, జీహెచ్ఎంసీ పరిధిని దాటి ఉన్న వాటికి 5-6 శాతం బేసిక్ వ్యాల్యూ ట్యాక్స్‌గా నిర్ణయించడం, అలాగే యాక్ట్ 19/2021 ద్వారా కన్వర్షన్ ఉత్తర్వులు జారీ చేసే అధికారం ఆర్‌డీఓల నుండి తాహ సీల్దార్‌లకు బదలాయించడం ప్రస్తుతం ఆన్‌లైన్ ద్వారా తాహసీల్దార్‌లు నిర్ణయించిన ఫీజుల ప్రకారం కన్వర్షన్ ప్రొగ్రెస్‌ను జారీ చేస్తున్నారు. అయితే ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిని విస్తరించడం ద్వారా ఎంతో విలువైన, రియల్ ఎస్టేట్ బూమ్ కలిగిన 27 ఙఒః (అర్బన్ లోకల్ బాడీ)ల వ్యవసాయ భూములను కన్వర్షన్ చేయాలంటే దాని ట్యాక్స్‌ని 5 శాతం నుండి 3 శాతంకు తగ్గించడం ద్వారా రాష్ట్ర ఖజానాపై ప్రభావం పడుతుంది. అంతేగాక ప్రస్తుతం ధరణి తర్వాత భూ భారతి చట్ట ప్రకారం జాయింట్ రిజిస్ట్రార్ లాగా తాహసీల్దార్‌లు ఉన్నారు. రిజిస్ట్రేషన్ చట్టం-1908 ప్రకారం,

గతంలో అయితే నాలా చట్టం 1963, భూమి వినియోగాన్ని బట్టి అంటే, రెసిడెన్షియల్, ఇండస్ట్రీస్, కమర్షియల్ ట్యాక్స్ ప్రతీ సంవత్సరం వసూల్ చేసేవారు.. దానికి బదులుగా వన్ టైం ట్యాక్స్‌గా నాలా చట్టం-2006 రూపొందించడం, దాని ప్రకారం, వ్యవసాయ భూములను ఇతర వ్యవసాయేతరానికి వినియోగించాలంటే దానిని కన్వర్షన్ చేసుకోవడం తప్పనిసరి. దానికి చట్టం వచ్చిన మొదట్లో బేసిక్ వ్యాల్యూకు 9 శాతం కన్వర్షన్ ట్యాక్స్ వసూల్ చేసేవారు.. అందుకు చట్ట ప్రకారం సంబంధిత రెవెన్యూ డివిజినల్ అధికారికి కన్వర్షన్ ఉత్తర్వులు జారీ చేసేవారు. తర్వాత 9 శాతం నుండి 3 శాతానికి కుదించడం జరిగింది. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత జీవో నెం 147 తేదీ: 16/12/2020 నాడు చట్టంలో సెక్షన్ 4(1)కు కన్వర్షన్ ట్యాక్స్‌కు అమెండ్‌మెంట్ చేశారు..డాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్ చెయ్యడంలో చట్ట ప్రకారం వసూలు చేయాల్సిన స్టాంప్ డ్యూటీలో పోర్టల్ అవకతవకలు జరిపే రాష్ట్ర ఖజానాకు కొన్ని వందల కోట్ల రూపాయలకు గండి కొట్టారని ఆరోపణలు వచ్చాయి.. దానిపై విచారణ జరుపుతారన్న సమయంలో ప్రస్తుతం తాహసీల్దార్‌లు అగ్రికల్చర్ నుండి నాన్ అగ్రికల్చర్ కన్వర్షన్‌తో కూడా సరైన ట్యాక్స్ వసూల్ చేశారా లేదా? విలీనం అయిన 27 అర్బన్ లోకల్ బాడీలలో వ్యవసాయ భూముల విస్తీర్ణం ఎక్కువ కాకుండా అధిక ధరలు గల్లి ఉండి, రియల్ ఎస్టేట్ అనేది ప్రాంతాలలో ఎక్కువ ఉండటం, ఒక దిక్కు ట్యాక్స్ గతం తక్కువ కావడం దానిపై సరైన ఆడిట్ లేకపోవడం, తహసీల్దార్‌లు కూడా అసలు చట్ట ప్రకారం ట్యాక్స్ కట్టారా? లేదా అన్నది ఎంక్వైరీ చెయ్యకపోవడం లాంటి సంఘటనల వలన వాటిపై కూడా రాష్ట్ర ప్రభుత్వం తగు దృష్టి పెట్టవలసి ఉన్నది. ఇకపోతే రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం సెక్షన్-3 (7) ప్రకారం నోటిఫైడ్ అయిన అర్బన్ ఏరియాతో వ్యవసాయేతర భూములకు 'భూ భారతి' చట్టం వర్తించదని స్పష్టంగా చెప్పింది.

# ప్రజాసేవే పరమార్థమైన మహాదాత!



చింతలపాటి సీతా రామచంద్ర వరప్రసాద మూర్తిరాజు ప్రముఖ గాంధేయవాది. స్వాతంత్ర్య సమరయోధులు. వందలాది ఎకరాలు దానం చేసిన దాత...సర్వోదయ ఉద్యమానికి చేయూత... ఆరు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక...ఆక్వా పరిశ్రమకు ఆద్యుడు.. విద్యాదాత, అభినవ భోజుడు, గాంధేయవాది, సర్వోదయ నాయకుడు. పశ్చిమ గోదావరి జిల్లా రాజకీయ ప్రముఖుడు. ఆయన కొల్లేరు రాజుగా గుర్తింపు పొందారు. చిన్ననాటనే రాజకీయాల్లో ప్రవేశించి ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక య్యారు. 1952 నుంచి 1982 వరకు తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, పెంటపాడు నియో జకవర్గాల నుంచి పోటీ చేసి గెలు పొందారు. పీవీ నరసింహారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మార్కెటింగు, గిడ్డంగులు, దేవాదాయ శాఖ మంత్రిగా పని చేశారు. ప్రోటెం స్పీకరుగా కూడా పనిచేశారు. మూర్తిరాజు తణుకు తాలూకా సత్యవాడలో 1919వ సంవత్సరం డిసెంబరు 16వ తేదీన . బాపిరాజు, సూరాయమ్మ దంపతులకు జన్మిం చారు. మగపిల్లలు పుట్టలేదని శ్రీరాముడిని వేడుకుంటూ భద్రా చలం శ్రీరాముని దర్శించారు.. భక్తి ప్రపత్తుల ఫలితంగా పుట్టినందున ఈయనకు సీతారామచంద్ర వర ప్రసాద మూర్తిరాజు అని నామ కరణం చేశారు. మూర్తిరాజుగారి బాల్యం కొంతమేర సత్యవాడలోనే గడిచింది. తరువాత నారాయణ పురంలో ఉండేవారు. ఇంటికి సమీపంలో గోదావరి ఏలూరు కాలువ పక్కనే పాకలు వేయించి, వాటిలో వివేకా నంద మాధ్యమిక పాఠశాలను బాపిరాజు తమ స్వంత యాజమాన్యంలో నిర్వహించేవారు. మూర్తిరాజు ఆ పాఠశాలలోనే మాధ్యమిక విద్య పూర్తిచేసారు. ఎనిమిదవ తరగతి వరకు అక్కడే చదివారు. మిడిల్ స్కూల్లో పిల్లలు ఎవరూ చేరలేదు. ఊరూరు తిరిగి,పాఠశాలను నిలబెట్టడానికి బాపిరాజు చాలా శ్రమించారు. ప్రభుత్వ అనుమతిని కూడా తెప్పించారు. తన పక్క గ్రామమైన పెదనింద్ర కొలనులో పార్లమెంటు నమూనాలో గాంధీభవనం నిర్మించి ప్రజల స్మృతి పథం నుంచి మహాత్ముని చెరిగి పోకుండా చేశారు. సర్వోదయ ఉద్యమానికి ఊపిరులూ దారు. 1955లో వినోభాబావే భూదానోద్యమంలో భాగంగా జిల్లాకు వచ్చినప్పుడు 100 ఎకరాల భూమిని దానం చేశారు. 1961లో ఉంగుటూరు మండలం నాచు గుంటలో అఖిల భారత సర్వోదయ సమ్మేళనం నిర్వహించారు. విద్యా రంగంపై తిరుగులేని ముద్ర: విద్యా రంగంలో మూర్తిరాజు తనదైన ముద్ర వేశారు. భీమవరం, ఏలూరు నగరాలకే పరిమితమైన విద్యను గ్రామీణ ప్రాంతాలకు తీసుకొచ్చిన ఘనత ఆయనదే. తాను ఎస్ఎస్ ఎల్‌సీ వరకు చదివినా చదువు విలువ గుర్తించి ప్రతి ఒక్కరూ విద్యావంతులను చేయాలనే తపన పడేవారు. బాపిరాజు ధర్మసంస్థ ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలు ఏర్పాటు చేశారు. వాటన్నింటికి దేశ నాయకుల పేర్లు పెట్టారు. కుటుంబంలో మహిళ చదువుకుంటే ఆ ఇల్లంతా విద్యావంతులవుతారనేది ఆయన దృఢ విశ్వాసం. అందుకోసం ఆయన జీవితాంతం కృషి చేశారు. కళల్ని సాహిత్యాన్ని ప్రేమించే మూర్తిరాజు కళాకారులకు ఎందరికో ఉపాధి చూపించారు. భూరి విరాళాలిచ్చి అభినవ భోజుడిగా పేరుపొందారు.. నేడు సినీరంగంలో ప్రముఖ హాస్య నటునిగా కొనసాగుతున్న ఎంఎస్ నారాయణ, పురాణ వ్యాఖ్యాత మైలవరపు శ్రీనివాసరావు ఆయన నెలకొల్పిన పాఠశాలల విద్యార్థులే. ప్రముఖ రచయిత, నటులు పరుచూరి గోపాలకృష్ణ ఆయన స్థాపించిన కళాశాలలో అధ్యాప కులుగా పనిచేశారు. మాజీ మంత్రులు దండు శివరామరాజు, మరో మాజీ మంత్రి కంతేటి సత్యనారాయణ రాజులు ఆయన శిష్యులే. శ్వాసకోశ, గుండె సంబంధ వ్యాధులతో 2012 నవంబర్ 12న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు. ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచారు. అందునిమిత్తం 40ఎకరాల భూమిని హామీ ఇవ్వ వలసి వచ్చింది.

స్కూల్ లో లక్ష్మీపతి ప్రధానోపా ధ్యాయులుగా, నరసింహాచార్యుల మంచి టీచర్లుగా ఉండేవారు. పాఠాలతోపాటు అనేక విషయాలు చెప్పేవారు. గాంధీ గురించి, ఆయన సిద్ధంతాల గురించి హృదయానికి హత్తుకునేలా చెప్పేవారు. వాస్త వానికి వారివల్ల దేశభక్తి అంటే ఏమిటో, ప్రజాసేవ అంటే ఏమిటొ మూర్తిరాజుకి తెలిసింది. మూర్తిరాజు తన జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేశారు. చిన్నతనంలోనే మహాత్మాగాంధీ ప్రభావం ఆయనపై పడి, చివరి వరకు నిజమైన గాంధేయవాదిగానే ఉన్నారు. మహాత్మాగాంధీ దేశ పర్యటనలో భాగంగా 1929లో జిల్లాకు వచ్చినప్పుడు చేబ్రోలు రైల్వేస్టేషనులో ఆయనను చూశారు. అప్పటి నుంచి గాంధీ మార్గంలోనే నడిచారు. గాంధేయ వాదిగా ముద్ర వేసుకొని సత్యం, అహింస, స్వదేశీ విధానాలను తాను ఆచరించడమే కాకుండా జిల్లా వ్యాప్తంగా వాటికి విశేష ప్రచారం కల్పించారు. మాంసా హారానికి దూరంగా ఉన్నారు. చిన్నతనం నుంచే ఖద్దరు వస్త్రాలను ధరించడం మొదలు పెట్టారు.

అనేక మంది రాజకీయనాయకుల సభలకు హాజరయ్యేవారు. బాబూ రాజేంద్రప్రసాద్, జయప్రకాశ్ నారాయణ తణుకు వచ్చినపుడు, టౌన్ హాల్ లో బహిరంగ సభలు జరిగాయి. వారి ఉపన్యాసాలు మూర్తిరాజుని ఎంతగానో ఆకట్టుకోగా స్నేగితులలో కలిసి విద్యార్థి కాంగ్రెస్ ను ఏర్పాటు చేసారు. ఆయనను అధ్యక్షుడుగా ఉండమన్నారు. కార్యదర్శికి బాధ్యత ఎక్కువ కాబట్టి కార్యదర్శి పదవిని ఎంచుకున్నారు. ముళ్ళ పూడి హరిశ్చంద్రప్రసాద్ ను అధ్యక్షుడుగా చేశారు. విద్యార్థి కాంగ్రెస్ లోని వారంతా ఒకే తరగతిలోని విద్యార్థులు.

కొవ్వలి గోపాలరావు, పుసులూరి కోదండ రామయ్య (ప్లీడరు), పొతాప్రగడ శ్రీరామారావు (ప్లీడదు), ముదిగంటి జగ్గన్నా శాస్త్రి మొదలైన నాయకులు తణుకు లోని కోమల విలాస్ దగ్గర గాంధీ బొమ్మ వద్ద సభలు జరిపేవారు. మూర్తిరాజు, స్నేహితులు కలసి సమావేశాలు ఏర్పాట్లు చేసేవారు. మూర్తిరాజు తణుకులో 1934 నుండి 1939 వరకు విద్యాభ్యాసం చేసారు. 1939 మార్చి నెలలో స్కూలు ఫైనల్ పరీక్ష జరగగా, అందులో ఫెయిలయ్యారు. దానితో చదువు మాని స్వగ్రామానికి తిరిగివెళ్ళారు. ఆతర్వాత చదువు కొనసాగిం చడానికి ప్రయత్నించలేదు.

తన పక్క గ్రామమైన పెదనింద్ర కొలనులో పార్లమెంటు నమూనాలో గాంధీభవనం నిర్మించి ప్రజల స్మృతి పథం నుంచి మహాత్ముని చెరిగి పోకుండా చేశారు. సర్వోదయ ఉద్యమానికి ఊపిరులూదారు. 1955లో వినోభాబావే భూదానో ద్యమంలో భాగంగా జిల్లాకు వచ్చినప్పుడు 100 ఎకరాల భూమిని దానం చేశారు. 1961లో ఉంగుటూరు మండలం నాచు గుంటలో అఖిల భారత సర్వోదయ సమ్మేళనం నిర్వహంచారు. విద్యా రంగంపై తిరుగులేని ముద్ర: విద్యా రంగంలో మూర్తిరాజు తనదైన ముద్ర వేశారు. భీమవరం, ఏలూరు నగరాలకే పరిమితమైన విద్యను గ్రామీణ ప్రాంతాలకు తీసుకొచ్చిన ఘనత ఆయనదే. తాను ఎస్ఎస్ ఎల్‌సీ వరకు చదివినా చదువు విలువ గుర్తించి ప్రతి ఒక్కరూ విద్యావంతులను చేయాలనే తపన పడేవారు. బాపిరాజు ధర్మసంస్థ ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలు ఏర్పాటు చేశారు. వాటన్నింటికి దేశ నాయకుల పేర్లు పెట్టారు. కుటుంబంలో మహిళ చదువుకుంటే ఆ ఇల్లంతా విద్యావంతులవుతారనేది ఆయన దృఢ విశ్వాసం. అందుకోసం ఆయన జీవితాంతం కృషి చేశారు. కళల్ని సాహిత్యాన్ని ప్రేమించే మూర్తిరాజు కళాకారులకు ఎందరికో ఉపాధి చూపించారు. భూరి విరాళాలిచ్చి అభినవ భోజుడిగా పేరుపొందారు.. నేడు సినీరంగంలో ప్రముఖ హాస్య నటునిగా కొనసాగుతున్న ఎంఎస్ నారాయణ, పురాణ వ్యాఖ్యాత మైలవరపు శ్రీనివాసరావు ఆయన నెలకొల్పిన పాఠశాలల విద్యార్థులే. ప్రముఖ రచయిత, నటులు పరుచూరి గోపాలకృష్ణ ఆయన స్థాపించిన కళాశాలలో అధ్యాప కులుగా పనిచేశారు. మాజీ మంత్రులు దండు శివరామరాజు, మరో మాజీ మంత్రి కంతేటి సత్యనారాయణ రాజులు ఆయన శిష్యులే. శ్వాసకోశ, గుండె సంబంధ వ్యాధులతో 2012 నవంబర్ 12న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు. ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచారు.

# కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

### - మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి - హైదరాబాద్ తరహాలో నిజామాబాద్ లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి స్థల పరిశీలన



**నిజామాబాద్, ఆగస్టు 22 ( ప్రజాగళం ప్రతినిధి )**కుల, మత తారతమ్య భేదం లేకుండా రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించడమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పేదల సొంతింటి కలను సాకారం చేసి, వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించడమే ప్రజా ప్రభుత్వం సంకల్పమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నిజామాబాద్ నగరంలో శనివారం మంత్రి పలు ప్రాంతాలలో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. నాగారంలోని నిర్మితి కేంద్రంలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో లబ్ధిదారుల కోసం నిర్మించనున్న హౌసింగ్ టవర్స్ స్థలాన్ని పరిశీలించారు. రెండు ఎకరాల విస్తీర్ణంలో ఆరు అంతస్తులతో కూడిన టవర్స్ నిర్మించనున్న నేపథ్యంలో తగిన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. అనంతరం 43వ డివిజన్ లోని పాముల బస్తీలో ఇందిరమ్మ పథకం కింద ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులతో మంత్రి పొంగులేటి భేటీ అయ్యారు. ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి, సకాలంలో బిల్లులు వచ్చాయా? అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తమ సొంత ఇంటి కలను సాకారం చేసిందని లబ్దిదారులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా తమ కృతజ్ఞతలు తెలియజేయాలని మంత్రిని కోరారు. లబ్దిదారులను కలిసి వారి సంతోషంలో పాలు పంచుకోవడం తనకు కూడా ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి హర్షం వెలిబుచ్చారు. లబ్ధిదారులకు గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన వస్త్రాలు బహూకరించారు. చివరి దశ నిర్మాణంలో ఉన్న ఇళ్లను సైతం సందర్శించి, త్వరగా నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు సూచించారు. అక్కడి నుండి ఐ.డీ.ఓ.సీని ఆనుకుని నిర్మించిన రెండు పడక గదుల ఇళ్ళను మంత్రి పొంగులేటి పరిశీలించారు. తక్షణమే పెండింగ్ పనులను పూర్తి చేయాలని కంట్రాక్టర్ ను ఆదేశించారు. నిధుల కొరత ఎంతమాత్రం లేదని, పనులు పూర్తి చేసిన 24 గంటల వ్యవధిలో బిల్లులు మంజూరు చేస్తామని అన్నారు. గుత్తేదారుతో యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయించి, డబుల్ బెడ్ రూమ్ భవన సముదాయాన్ని స్వాధీనపర్చుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. విద్యుత్, తాగునీరు, సానిటేషన్ పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలన్నారు.

**లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ.**

స్థానిక రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ లబ్ధిదారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ కేటాయింపు పత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, డాక్టర్ భూపతి రెడ్డి, నగర మేయర్ ఉమారాణి, గృహ నిర్మాణ సంస్థ ఎం.డీ గౌతమ్, కలెక్టర్ భవేష్ మిశ్రా, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు తదితరులు ఈ సంరంభంలో భాగస్వాములు అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, కులం, మతం, రాజకీయాలకు అతీతంగా, పట్టణం, గ్రామం, గూడెం, తండా అనే తేడా లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మొదటి విడతలో రాష్ట్రంలో 4.50 లక్షల ఇళ్ళను మంజూరు చేశామని, రెండవ విడతలో 2.5 లక్షల ఇళ్ళను, హైదరాబాద్ లో లక్ష ఇళ్ళను కలుపుకుని ఇప్పటివరకు మొత్తం 8 లక్షల ఇళ్ళను తమ ప్రభుత్వం పేదలకు అందిస్తోందని మంత్రి అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేసేంత వరకు విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో కమీషన్ లకు ఆశపడి కాళేశ్వరం కట్టారు కానీ, పదేళ్ల కాలంలో పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని మంత్రి పొంగులేటి ఆక్షేపించారు. గత ప్రభుత్వం ఒకవేళ ఏడాదికి రెండు లక్షల చొప్పున ఇండ్లు ఇచ్చి ఉంటే, నేడు తెలంగాణ రాష్ట్రంలో పేదలందరికీ సొంత ఇండ్లు సమకూరేవని అన్నారు. గత ప్రభుత్వంలో అసంపూర్తిగా మిగిలిపోయిన, మొండి గోడలకే పరిమితమైన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను సైతం పూర్తి చేసి, లబ్దిదారులకు కేటాయించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఇందులో భాగంగానే నిజామాబాద్ నగరంలో ప్రస్తుతం 400 మంది లబ్దిదారులకు రెండు పడక గదుల ఇళ్ళను పంపిణీ చేస్తున్నామని, వారం పది రోజుల్లో మరో 300 మందికి అందజేస్తామని అన్నారు. ఇళ్ళ కేటాయింపులు పూర్తి పారదర్శకంగా జరిగేలా, అర్హులైన వారికే దక్కేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. పట్టణాలు, నగరాలలో ఇళ్ళ స్థలాలు లేని నిరుపేదల కోసం హైదరాబాద్ తరహాలోనే ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే నిజామాబాద్ నగరంలో హౌసింగ్ బోర్డుకు చెందిన నాగారం నిర్మితి కేంద్రం వద్ద ప్రయోగాత్మకంగా ఇందిరమ్మ టవర్స్ నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలించామని తెలిపారు. వారం రోజుల్లో పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించామన్నారు. గత ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాలతో 8.20లక్షల కోట్ల రూపాయల అప్పుల భారంలో రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ, ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలను వర్తింపజేయడమే సంకల్పంగా తమ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రూపాయి ఖర్చు లేకుండా పేదలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని అన్నారు. పూర్తి పారదర్శకంగా, అర్హత ప్రాతిపదికన పేదలకే ఇళ్లు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. మహిళల అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, వారి పేరిటే ఇందిరమ్మ ఇండ్లు, ఇతర సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నామని గుర్తు చేశారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించాలని అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా బోధన జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తోందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రాధాన్యతా క్రమంలో అమలు చేస్తున్నామని, ఇందులో భాగంగానే ఏడాది కాలంలోనే మొదటి విడత కింద 4.50లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోనే అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని వివరించారు. ఓ వైపు ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు సమాంతరంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. అయినప్పటికీ, ప్రతిపక్షాలు పసలేని ఆరోపణలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. ప్రజలు వాస్తవాలను గమనించాలని, సంక్షేమాభివృద్ధికి పాటుపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలవాలని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ కోరారు. ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, డాక్టర్ భూపతి రెడ్డిలు మాట్లాడుతూ, డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ పట్ల హర్షం వెలిబుచ్చారు. మంత్రి వెంట సీ.పీ సాయి చైతన్య, డీ.ఆర్.ఓ గీత, ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతో పేదల సొంతింటి కల సాకారం

### - టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**నిజామాబాద్ ఆగస్టు 22 ( ప్రజాగళం ప్రతినిధి)**పేదల జీవిత స్వప్నమైన సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ పట్టణంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. నాడు పీసీసీ అధ్యక్షుడిగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన అనంతరం ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నియోజకవర్గానికి 3,500 డబుల్ బెడ్రూమ్ ఇళ్లకు అదనంగా నిజామాబాద్ జిల్లాకు మరిన్ని ఇళ్లు మంజూరు చేసి లబ్ధిదారులకు అందిస్తున్నామని చెప్పారు. అర్హులైన పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పేదల మేలు కోరే కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేస్తోందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు పసలేని ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతోందన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి. నిజామాబాద్ జిల్లా అభివృద్ధిపై మరోసారి సమగ్ర సమీక్ష నిర్వహించి, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, మేయర్ ఉమారాణి, డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, బొబ్బిలి రామకృష్ణ, కవితరెడ్డి , పట్టణ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్ల బంద్ కు సంపూర్ణ మద్దతు

### - తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత



నిజామాబాద్ ఆగస్టు 22 (ప్రజా గళం ప్రతినిధి )న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆటో, క్యాబ్, వ్యాన్ డ్రైవర్లు ఈనెల 24 నుంచి తలపెట్టిన బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత తెలిపారు. శనివారం బంజారాహిల్స్ లోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ రక్షణ ట్రేడ్ యూనియన్ (టీఆర్టీయూ) సహా పలు ఆటో యూనియన్ ల నాయకులతో కలిసి బంద్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, ఆర్టీసీ యాజమాన్యానికి ఈవీ ఆటోలు ఇచ్చి లాస్ట్ మైల్ కనెక్టివిటీ సర్వీస్ ప్రారంభించాలన్న ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. లాస్ట్ మైల్ కనెక్టివిటీ సర్వీస్ ను ఇప్పుడున్న ఆటోడ్రైవర్లతో నడిపించాలని డిమాండ్ చేశారు. ఆటో, ట్రాన్స్ పోర్ట్ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలకు అనుగుణంగా చార్జీలు పెంచాలని.. ఓలా, ఉబర్, ర్యాపిడోలకు బదులుగా ప్రభుత్వమే యాప్ తీసుకురావాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఆటోడ్రైవర్లకు ఏడాదికి రూ. 12 వేల చొప్పున అందజేయాలని డిమాండ్ చేశారు. శిశువు మృతికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో శిశువు మృతికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కామారెడ్డి జీజీహెచ్ లో శిశువు మృతిపై ఎక్స్ (ట్విట్టర్)లో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రసవం కోసం కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో చేరిన ఎక్కపల్లి తండాకు చెందిన గర్భిణికి సకాలంలో డెలివరీ చేయకపోవడంతోనే శిశువు మృతిచెందిందని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఇలాంటి ఘటనలు తరచు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. శిశువును కోల్పోయిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## యూరియా కొరతపై రైతన్నల ఆందోళన


### -ఈరవత్రి రాజశేఖర్ మద్దతు



**ఆర్మూర్, ఆగస్టు 22 (ప్రజగళం )**ఆర్మూర్ పట్టణంలో శనివారం రైతన్నలు చేపట్టిన యూరియా కొరత ఆందోళనకు ఈర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్, మద్దతు తెలిపారు. యూరియా యాప్ కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఆర్మూర్ ప్రాంత రైతాంగం చైతన్యవంతమైనదని, యూరియా అందుబాటులో లేకపోతే పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సరిపడా యూరియాను వెంటనే సరఫరా చేయాలని ప్రభుత్వాలను, ప్రజాప్రతినిధులను డిమాండ్ చేశారు. ఎకరానికి మూడు యూరియా నంచులు అందించాలని కోరారు. అన్నదాతల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం సరికాదని, యూరియా సరఫరా విషయంలో పాలకుల వైఖరిని ఖండిస్తున్నామని తెలిపారు. ఇకనైనా రైతుల ఆవేదనను అర్థం చేసుకుని పంటలను కాపాడేలా తగినంత యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు వంద శాతం న్యాయం జరిగే వరకు తమ మద్దతు కొనసాగుతుందని ఈరవత్రి రాజశేఖర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఆర్ ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్, రామ్ చందర్, నూకల శేఖర్, వినోద్, దినేష్, శ్రావణ్, కర్తన్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో రిమాండ్ ఖైదీ ఆత్మహత్య యత్నం

### - ఎస్కార్ట్ పోలీసుల కళ్ళు గప్పి 3అంతస్తు పై నుండి దూకిన రిమాండ్ ఖైదీ





**నిజామాబాద్ క్రైమ్ ఆగస్టు 22( ప్రజాగళం )**నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పోలీసుల కట్టుదిట్టమైన భద్రత మధ్య ఓ రిమాండ్ ఖైదీ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఎస్కార్ట్ పోలీసుల నుండి తప్పించుకొని మూడవ అంతస్తు నుండి కిందికి దూకాడు. ఒకటవ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఇటీవల భిక్కనూరు పోలీస్ స్టేషన్?లో లకావత్? రాజు అనే వ్యక్తిపై కేసు నమోదైందని కేసులో భాగంగా అతడిని సారంగపూర్? సెంట్రల్? జైలుకు తరలించారు. శనివారం సాధారణ వైద్యపరీక్షల్లో భాగంగా ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి అతడిని తీసుకొచ్చారన్నారు.. అయితే జైలు ఎస్కార్ట్ పోలీసుల మధ్య ఉన్న లకావత్ రాజు వారిని తప్పించుకుని జీజీహెచ్? ఆసుపత్రి మూడవ అంతస్తు నుంచి కిందికి దూకడన్నారు . దీంతో అతడి తలకు, ఛాతిలో బలమైన గాయాలయ్యాయి. హఠాత్తుగా జరిగిన ఈ ఘటన నుంచి తేరుకున్న పోలీసులు వెంటనే రాజును జీజీహెచ్?లోని ఎమర్జెన్సీ వార్డులో చేర్పించారు. ప్రస్తుతం అతడికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన జీజీహెచ్?లో కలకలం రేపింది.

## సీనియర్ నటీ షావుకారు జానకి మృతి పట్ల సంతాపం

### -ఘనంగా నివాళులు అర్పించిన శ్రీ గౌతమ కళా సమితి


**నిజామాబాద్, ఆగష్టు 22(ప్రజాగళం)**కళైమామని,పద్మశ్రీ షావుకారు జానకి మృతి పట్ల నిజామాబాద్ శ్రీ గౌతమ కళా సమితి ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఇందూరు సీనియర్ నటులు, దర్శకులు శ్రీపాద కుమార శర్మ అధ్యక్షతన సమావేశ మైయ్యారు. జిల్లా కేంద్రంలోని మాణిక్ భవన్ కళా వేదిక లో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కళా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ తెలుగు సినీ రంగానికి తనకంటు ఓ ప్రత్యేక నటనతో హీరోయిన్ గా,ప్రముఖ నటులు ఎన్.టి.ఆర్., ఎ.ఎన్.ఆర్., ఎంజి.ఆర్., శివాజీ గణేషన్ లతో నటించి ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో క్యారక్టర్ నటిగా రాణించి, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంలో ఎన్నో విజయవంతమైన చిత్రాలలో నటించారన్నారు. అనర్గలమైన వాక్ చాతుర్యంతో వ్యాఖ్యతగా కూడా పేరుపొంది, ఏడు పదుల సినీ జీవితంలో మచ్చలేని నటిగా గుర్తింపు పొందరన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ గౌతమ



కళాసమితి సభ్యులు, నటులు పి. రాములు, సుభాష్ రెడ్డి, వి.పి. చందన్ రావు కార్యదర్శి ఎన్. రఘు, తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ లో డబుల్ బెడ్ రూమ్ టవర్లు నిర్మించాలి...

### - అర్హులందరికీ ఇళ్లు ఇవ్వాలి.. - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్,ఆగస్ట్ 22,ప్రజాగళం:**నియోజకవర్గంలో స్థలం లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల టవర్లను నిర్మించి ఇవ్వాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నగరంలో పేదలకు స్థలం ఉండే అవకాశం లేదని, కావున ప్రభుత్వ స్థలంలోనే హైదరాబాద్ తరహాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల టవర్లను నిర్మించాలని కోరారు. ప్రధానంగా రెండు దశల్లో గత 12 సంవత్సరాలుగా తెలంగాణలో డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వని నియోజక వర్గం కేవలం నిజామాబాద్ అర్బన్ మాత్రమే అన్నారు. ఇప్పటికైనా ఇవ్వడం సంతోషకరమన్నారు. ఇటీవల మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి ఇందిరమ్మ ఇల్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకి సంబంధించి పలు అంశాలను తీసుకెళ్లానని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 10లోపు రూ.500 ల బోనస్ కుతప్పనిసరిగా నమోదు చేసుకోవాలి...

### - ఎడపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్దిరామేశ్వర్ రైతులను కోరారు....

**ఎడపల్లి, ఆగస్టు 22:** (ప్రజా గళం)2026 వాన కాలం సీజన్ సన్న వరి సాగు చేసే రైతుల కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించిం ది. ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిన ఏడు ప్రత్యేక సన్న వరి రకాలను సాగు చేస్తున్న రైతులకు మద్దతు ధరకు అదనంగా రూ. 500 బోనస్ చెల్లించనున్నట్లు ఎడపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధిరామేశ్వర్ చెప్పారు. అర్హులైన రైతులకు,ఈ ఆర్థిక లబ్ధిని పొందడా నికి సెప్టెంబర్ 10 లోపు తమ సాగు వివరాలను తప్ప నిసరిగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. రైతులు విత్తనాలు పొందిన మార్గాన్ని బట్టి నమోదు పక్రియను రెండు వర్గాలుగా వర్గీకరించారని అయన తెలిపారు. గుర్తింపు పొందిన డీలర్ల వద్ద విత్తనాలు కొను గోలు చేసిన రైతుల వివరాలను డీలర్లే స్వయంగా పోర్టల్లో నమోదు చేస్తారన్నారు. అలాగే సొంత విత్తనాలు, ఇతర రైతుల వద్దలేదా పరిశోధనా స్థానాల నుంచి విత్తనాలు పొందిన వారు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారికి రైతు ధ్రువీ కరణ పత్రం సమర్పించా ల్సి ఉంటుందని పేర్కొన్నారు. సన్న వరి సాగు చేసిన ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని,గడువు ముగిసేలోగా రైతులందరు తమ పేర్లను నమోదు చేయించుకోవాలని ఆయన వ్యవసా య శాఖ అధికారి సిద్దిరామేశ్వర్ కోరారు.



# సొంత పార్టీపై విమర్శలు



**హైదరాబాద్ :** బీజేపీకి ఆయన బద్ధుడైన నాయకుడే. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలవడం అంటే ఆషామాషీ వ్యవహారం కానే కాదు. కానీ గెలిచి చూపించిన రాజకీయ మొనగాడు రాజాసింగ్. గోషామహల్ ఎమ్మెల్యేగా 2014 నుంచి వరుసగా బీజేపీ గుర్తుతో గెలిచి వస్తున్న రాజా సింగ్ ని పార్టీ 2023 ఎన్నికల తరువాత సస్పెండ్ చేసింది. ఆయన కొన్ని విషయాల్లో సొంత పార్టీ మీదనే విమర్శలు చస్తున్నారు అన్న కారణంతో పక్కన పెట్టారు. అయితే ఏదో నాటికి ఆయన బీజేపీ గూటికి చేరుతారు అన్న ప్రచారం ఒక వైపు ఉండగానే రాజా సింగ్ ఏ మాత్రం తగ్గడం లేదు. తన అభిప్రాయాలను ఆయన కుండబద్దలు కొడుతున్నారు. ఆయన బీజేపీకి నిర్మాణాత్మకమైన సూచనలు ఇస్తున్నట్లుగానే అవి ఉంటున్నా అదే సమయంలో ఘాటైన విమర్శలుగా కూడా కనిపిస్తున్నాయి బీజేపీ తెలంగాణాలో అధికారంలోకి వస్తుందా అని రాజా సింగ్ ప్రశ్నించారు. ఆ ఇద్దరు నేతలు కలిస్తే ఏమి జరుగుతుందని ఆయన కీలక ప్రశ్నను సంధించారు. ఆ ఇద్దరు నేతలు ఎవరో కాదు కేంద్ర మంత్రి బండి సంజయ్ అలాగే మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్. ఈ ఇద్దరు నాయకులను తెలంగాణా బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి అభయ్ సింగ్ పిలిపించి చేతులు కలిపారు. విభేదాలు మరచి కలసికట్టుగా పనిచేయాలని సూచించారు. దీంతో బీజేపీ తెలంగాణాలో తన వ్యూహాత్మకమైన అడుగులతో ముందుకు సాగుతోంది అన్న సంకేతాన్ని ఇచ్చినట్లు అయింది. ఇపుడు దానిని రాజా సింగ్ తప్పు పడుతున్నారు. ఇద్దరు నేతలు చేతులు కలిపితే బీజేపీ అధికారంలోకి వస్తుందా అని ఆయన నిలదీస్తున్నారు బీజేపీలో ఎంతో మంది సీనియర్ నాయకులు అలాగే కార్యకర్తలు ఉన్నారని ఆయన గుర్తు చేశారు. వారి సంగతి ఏమిటి అని కూడా ప్రశ్నించారు. అంటే పార్టీలో నాయకులందరినీ బీజేపీ ఇంకా కలుపుకొని పోవడం లేదన్న విమర్శ ఆయన మాటలలో కనిపిస్తోంది. అదే సమయంలో కార్యకర్తలకు ఉత్సాహం కలిగించేలా యాక్షన్ ప్లాన్ లేదని కూడా ఆయన చెబుతున్నట్లుగా ఉంది. నిజానికి బీజేపీలో ఇద్దరు కీలక నేతలు షేక్ హ్యాండ్స్ ఇచ్చుకున్నారు. విభేదాలు తగ్గాయి. ఇది మంచి సంకేతాలను ఇస్తుందని కమలనాధులు ఒక వైపు పొంగుతున్నారు. దాని మీద రాజా సింగ్ తన ఘాటు విమర్శలతో నీళ్ళు జల్లేశరు అని అంటున్నారు. .కమలం పార్టీ తెలంగాణాలో కదనోత్సాహంతో ఉంది. మూడు కార్పోరేషన్ల మేయర్ పదవులు గెలుచుకోవాలని పట్టుదలగా ఉంది. అలా తన సత్తా చాటాలని చూస్తోంది. అయితే బీజేపీ ఉత్సాహానికి గాలి తీసేశారు రాజాసింగ్ అంటున్నారు. మూడు కార్పోరేషన్ల మేయర్లు గెలవడం కాదు ముందు ఒక్క కార్పోరేషన్ లో అయినా సగం సీట్లు గెలిచి చూపించండి చాలు అని సవాల్ చేసేలా మాట్లాడారు. అంటే బీజేపీకి ఒక్క కార్పొరేషన్ గెలిచే అవకాశాలు లేవని రాజా సింగ్ తన ముందస్తు అంచనాను ఇలా బయటపెట్టారా అని చర్చ సాగుతోంది. అంతే కాదు ఆయన బీజేపీ ప్రస్తుత అధ్యక్షుడు రామచంద్రరావు మీద మీద కూడా కామెంట్స్ చేశారు. ఆయన చేతులు కట్టేశారని మరి ఎలా పనిచేస్తారు అని ప్రశ్నించారు ఒక వ్యక్తి కోసమే అధినాయకత్వం ఆలోచించే విధానాలు వద్దు అని హితవు పలికారు. మొత్తానికి దూరంగా ఉంటూనే కమలానికి కఠినమైన తీరులోనే సలహాలు సూచనలతో పాటు దిశా నిర్దేశం చేశారు రాజాసింగ్. దీనిని బీజేపీ అధినాయకత్వం ఏ విధంగా చూస్తుంది అన్నదే ఇపుడు చర్చ మరి.

# హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌లో కొత్త రూల్..!



హైదరాబాద్, ,: హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్, పట్టణ అభివృద్ధిని ప్రభావితం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 10 అంతస్తులు దాటి నిర్మించే భవనాలకు టీడీఆర్ కొనుగోలు తప్పనిసరి చేసింది. చెరువులు, నదుల పరిరక్షణకు భూసేక రణను వేగవంతం చేసేందుకు ఆకర్షణీయమైన టీడీఆర్ ప్యాకేజీని ప్రకటించింది. హైదరాబాద్ మహానగరంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని, పట్టణ అభివృద్ధిని ప్రభావితం చేసేలా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలోని చెరువులు, నదుల పరిరక్షణతో పాటు మౌలిక సదుపాయాల కల్పన కోసం భూసేకరణను వేగవంతం చేసేందుకు 'టీడీఆర్' నిబంధనలను సవరిస్తూ పురపాలక శాఖ జీవో నం.16ను విడుదల చేసింది. ఈ కొత్త ఉత్తర్వులు ఔటర్ రింగ్ రోడ్ వరకు విస్తరించిన తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని 300 డివిజన్లకు వర్తిస్తాయి.కొత్త నిబంధనల ప్రకారం.. నగరంలో 10 అంతస్తులు దాటి నిర్మించే ప్రతి భవనానికి టీడీఆర్ కొనుగోలు తప్పనిసరి చేశారు. 11వ అంతస్తు నుంచి పై అంతస్తుల వరకు మొత్తం నిర్మాణ విస్తీర్ణంలో 10 శాతానికి సమానమైన టీడీఆర్ సర్టిఫికెట్లను బిల్డర్లు సమర్పించాల్సి ఉంటుంది. దీనివల్ల మార్కెట్‌లో నిల్వ ఉన్న టీడీఆర్ బాండ్లకు విపరీతమైన డిమాండ్ పెరుగుతుంది. ఒకవేళ బిల్డర్లు తమ భూమిని ప్రభుత్వానికి ఉచితంగా అప్పగిస్తే.. వారికి సెట్‌బ్యాక్, భవన ఎత్తు నిబంధనలలో ప్రత్యేక సడలింపులు కూడా కల్పిస్తారు. చెరువులు, నదుల సమీపం లోని పట్టా భూములను స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం ఆకర్షణీయమైన ప్యాకేజీని ప్రకటించింది. ఎఫ్‌టీఎల్ పూర్తిస్థాయి నీటి మట్టం పరిధిలోని భూములకు 200 శాతం టీడీఆర్, చెరువుల బఫర్ జోన్లలోని భూములకు 300 శాతం టీడీఆర్, బఫర్ వెలుపలి భూములు అభివృద్ధి కోసం సేకరిస్తే ఏకంగా 400 శాతం టీడీఆర్ ఇవ్వాలని నిర్ణయించారు. అయితే, భూసేకరణ విస్తీర్ణం ఒక ఎకరా కంటే ఎక్కువగా ఉంటే ఆ దరఖాస్తును ప్రభుత్వం నేరుగా పరిశీలిస్తుంది. మూసీ నది పరీవాహక ప్రాంతం, చెరువుల సుందరీ కరణకు భూ యజమానుల నుంచి ఎదురవుతున్న అడ్డంకులను తొలగించడానికి ఈ నిర్ణయం దోహదపడనుంది.

గతంలో జారీ చేసిన సుమారు రూ. 10 వేల కోట్ల విలువైన టీడీఆర్ సర్టిఫికెట్లు మార్కెట్‌లో పేరుకుపోయి, వాటి విలువ పడిపోయింది. ఫలితంగా యజమానులు భూములు ఇచ్చేందుకు నిరాకరిస్తూ నగదు పరిహారం కోరుతున్నారు. ఇప్పుడు పెద్ద భవనాల నిర్మాణానికి టీడీఆర్ తప్పనిసరి చేయడం వల్ల, బిల్డర్లు వీటిని కొనుగోలు చేయక తప్పదు. దీనివల్ల మార్కెట్‌లో టీడీఆర్ ధర పెరగడంతో పాటు, ప్రభుత్వంపై నగదు పరిహారం భారం తగ్గుతుంది. తద్వారా నిధుల కొరతతో ఆగిపోయిన రోడ్ల విస్తరణ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులు వేగవంతం కానున్నాయి.

# నిలిచిపోయిన ఊరు-వాడ



**హైదరాబాద్ :** వంద కోట్లతో సోషల్ సర్వీస్ చేస్తాం? గ్రామాలను తీర్చిదిద్దుతాం ప్రజాసమస్యలను పాలకుల దగ్గరకు చేరుస్తామంటూ భారీ ఎలివేషన్లు ఇచ్చిన సంస్థ.. షట్‌డౌన్ చేస్తున్నట్లు సంచలన ప్రకటన చేసింది. అసలింతకి ఏం జరిగిం ఎన్టీఆర్ చెప్పినా ప్రజాసేవ ఆపేదేలేదన్న నిర్వాహకులు ఎందుకు వెనక్కి తగ్గారు కావాలనే ఆగిపోయారా ఎవరైనా ఆపేశారా అనేది సంచలనంగా మారింది.. సోషల్ మీడియా సెన్సేషన్.. రా ఎన్టీఆర్ సంస్థ బుధవారం సడెన్‌గా యూటర్న్ తీసుకుంది. తమ సేవలను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు ఎక్స్‌లో ప్రకటించడం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. అయితే ఇది ఎన్టీఆర్ అభిమానుల ఒత్తిడితో జరిగిందా లేక ఎన్టీఆర్ ఆఫీస్ నుంచి డైరెక్ట్ మెసేజ్ ఏమైనా వెళ్లిందా లేకపోతే మరెవరి ప్రమేయమైనా ఉందా అన్న చర్చ సోషల్ మీడియాలో రచ్చ లేపుతోంది. రా ఎన్టీఆర్ సంస్థను నిలిపివేస్తున్నామని చెప్పడంతో పాటు? ఇందులో విషయం సాధించిన వారందరికి అభినందనలని ఫినిషింగ్ టచ్ ఇవ్వడం సరికొత్త చర్చకు తెరలేపింది. ఊరు?వాడ పేరుతో సుమారుగా 100 కోట్ల సేవా యజ్ఞం చేపడుతున్నట్టు రా ఎన్టీఆర్ సంస్థ ఆర్గనైజర్ సాయి రూప్ ఓ సంచలనమే సృష్టించారు. ఫ్యాన్స్ వద్దన్నా తమ హీరో ప్రతిష్ట దెబ్బతింటుందని పలువురు కంప్లైంట్ చేసినా రా ఎన్టీఆర్‌తో తమకు ఎలాంటి సంబంధం లేదని ఎన్టీఆర్ ఆఫీస్ నుంచి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చినా ఏమాత్రం తగ్గకుండా ఈనెల 18న తిరుపతిలో మీటింగ్ పెట్టి తమ అజెండా ఏంటో వివరించారు సంస్థ ఆర్గనైజర్ సాయిరూప్. అభిమాని అంటే నలుగురికి ఉపయోగపడాలి అనే ఎన్టీఆర్ మాటను దృష్టిలో పెట్టుకొనే సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఎవరు అడ్డొచ్చినా, ఎన్ని కేసులు పెట్టినా సేవ చేస్తామని రా ఎన్టీఆర్ సంస్థకు భారీ ఎలివేషన్లిచ్చారు. కట్ చేస్తే? క్లోజ్ బటన్ నొక్కి ఇప్పుడందరిని షాక్‌కు గురిచేశారు.అయితే? ఎందుకు వెనక్కి తగ్గారో, సంస్థను ఎందుకు మూసివేస్తున్నారో అన్న విషయాలపై రా ఎన్టీఆర్ నిర్వాహకులు ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. కానీ 100 కోట్లు నిధులు ఎక్కడి నుంచి వస్తాయి అన్న ప్రశ్నలకు సాయి రూప్ దగ్గర స్పష్టమైన సమాధానం లేకపోవడం, ఫలితంగా పెద్దఎత్తున విమర్శలు రావడమూ ఓ కారణంగా చర్చించుకుంటున్నారు. మరోవైపు ఎన్టీఆర్ అభిమానుల సంఘం కన్వీనర్ సైతం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే ఆఫ్టర్ ప్రెస్‌మీట్ రా ఎన్టీఆర్ సంస్థపై విమర్శలు మరింత పెరిగాయి. దీంతోనే రా ఎన్టీఆర్ సంస్థ సేవలను నిలిపివేసిందన్న ప్రచారమూ జరుగుతోంది.మరోవైపు ఊరు-వాడ కార్యక్రమాన్ని క్యాన్సిల్ చేయాలని ముగ్గురు బలమైన వ్యక్తులు పోరాడుతున్నారు అంటూ తనదైన శైలిలో కామెంట్లు చేశారు సాయిరూప్. అయితే ఇప్పుడు వారి మాటలు నిజమయ్యాయా.. నిజంగానే ఈ కార్యక్రమాన్ని నిలిపివేయడానికి కొన్ని శక్తులు పోరాడాయా అందుకే విజయం సాధించిన వారికి అభినందనలు అంటూ రా ఎన్టీఆర్ ఇలాంటి పోస్ట్ పెట్టిందా అంటూ పలు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంగా ఇప్పుడు సోషల్ మీడియాలో వినిపిస్తున్న ఈ ప్రశ్నలన్నింటికి సమాధానం కావాలంటే రా ఎన్టీఆర్ ఆర్గనైజర్ సాయిరూప్ మళ్లీ మాట్లాడాల్సిందే.

# సమాజంలో మార్పు విద్యతోనే సాధ్యం



క్లాసు రూంలో పాఠాలు చెబుతున్న ఆ ప్రొఫెసర్.. ఆ తరగతి పిల్లలకి అధ్యాపకురాలు మాత్రమే కాదు.. వారిలో దాగున్న ఎన్నో ప్రశ్నలకి సమాధానం. సమాజం నుండి ఎంతో వివక్షని ఎదుర్కొన్న తను చెప్పే పాఠాలు ఆ పిల్లల మెదళ్లల్లో సమాజంలో తనలాంటి వాళ్లని చూసే చూపుని మారుస్తుంది. గౌరవాన్ని కలిగిస్తుంది. క్యాంపస్‌లో ఆమె వేసే ప్రతి అడుగులో చూస్తున్న వారికి, వింటున్న వారికి, గౌరవిస్తున్న వారికి ప్రతి ఒక్కరికీ ఆమె సాధించిన విజయం కనిపిస్తుంది. ఎందుకంటే ఆ ప్రొఫెసరమ్మ ట్రాన్స్‌జెండర్. తమిళనాడు లయోల కాలేజీలో ఈ ఏడాది జూన్ నుండి అసిస్టెంట్ ఇంగ్లీష్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆమె పేరు డాక్టర్ ఎన్. జెన్సీ.

తమిళనాడు చరిత్రలో ఉన్నతవిద్యలో అర్హత సాధించిన, ఉన్నత కొలువు దీరిన మొట్టమొదటి ట్రాన్స్.. జెన్సీ. ఒకప్పుడు విద్యాలయం నుండి గెంటివేయబడిన తను ఈరోజు ఆ విద్యాలయంలోనే గౌరవమర్యాదలు పొందుతున్న హోదాలో ఉన్నారు. ఇంగ్లీష్ లిటరేచర్‌లో పిహెచ్‌డి చేసిన జెన్సీకి అధ్యాపక వృత్తి అంటే ఎనలేని ప్రేమ. పిల్లలని విద్యావంతులని చేసి, సమాజాన్ని చైతన్యం చేయాలన్న లక్ష్యం ఆమెది. విద్య తనలాంటి వారిని ఎంత అందలం ఎక్కిస్తుందో ఆమె నిరూపించలానుకున్నారు. అందుకే ఎన్నో కష్టనష్టాలు పడి, అవమానాలు ఎదుర్కొని మరీ డాక్టరేట్ సాధించారు. అయితే ఈ విజయం పట్ల ఆమె సంతోషంగా లేరు. ట్రాన్స్ వ్యక్తుల పట్ల సమాజం చూపే వివక్ష పోయినప్పుడే తనకి ఆనందమని ఆమె పదే పదే చెబుతారు. 'ఈ సమాజం ట్రాన్స్ వ్యక్తులని భిన్నంగా చూస్తుంది. ఇంటి నుండి గెంటేయాలని చెబుతుంది. కానీ ట్రాన్స్ వ్యక్తులని చదివించండి' అని ఆమె అంటారు. ప్రొఫెసర్‌గా ఉన్న ఆమె తనలాంటి వారి పట్ల సమాజం దృష్టికోణం మార్పించాలని నిరంతరం శ్రమిస్తున్నారు. టెడ్ స్పీకర్‌గా విద్యాసంస్థలు, సామాజిక వేదికలు, ప్రజా వేదికలలో 50కి పైగా ప్రేరణాత్మక ఉపన్యాసాలు ఇచ్చి సమాజంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తన కమ్యూనిటీ వ్యక్తులు ఎదుర్కొనే పలు సమస్యలపై కూడా ఆమె పనిచేస్తున్నారు. సాధారణంగా ఏదేని గుర్తింపు పత్రాల్లో లింగనిర్ధారణ ముఖ్యంగా చేస్తారు. అయితే ట్రాన్స్ వ్యక్తులు మొదట ఉన్న గుర్తింపు తరువాతి కాలంలో మార్చుకోవాల్సి వస్తుంది. ఇది అంత సాధారణమైన ప్రక్రియ కాదు. ఎన్నో ఇబ్బందులు పడాలి. జెన్సీ ఆ సమస్యలను పరిష్కరించి కమ్యూనిటీ వ్యక్తులకి సాయం చేస్తున్నారు. అంతేకాదు, సామాజికంగా, విద్యాపరంగా ఎదుర్కొనే సమస్యలపై సలహాలు ఇస్తున్నారు. దీనిపై ఆమె ఇలా అన్నారు. 'ఈ ప్రయాణంలో నేను ఎన్నో ఇబ్బందులు పడ్డాను. పోరాడాను. నా తరువాత వచ్చేవారికి ఈ సమస్యలు పునరావృతం కాకూడదు. అందుకే సాయం చేస్తున్నాను'. ప్రొఫెసర్‌గా, సామాజిక కార్యకర్తగా రెండు బృహత్తర బాధ్యతల్లో తలమునకలైన జెన్సీ ఈ ప్రయాణంలో ఎంత ముందుకు వెళ్లారంటే.. ఇటీవల పేదపిల్లలకి అవార్డు ప్రదానం చేస్తున్న ఓ జంట, ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెన్సీని పిలిచారు. అప్పుడు 'సమాజంలో ఈ మార్పు రావాలనే నా ప్రయత్నం. ఇది అన్ని చోట్లా రావాలి' అంటూ ఎంతో ఉద్వేగంగా మాట్లాడారు. సమాజంలో ఇంతటి ప్రభావం చూపిస్తున్న జెన్సీ ఇప్పుడు తన కమ్యూనిటీకే కాదు. ఎంతోమందికి స్ఫూర్తిమంతంగా కనిపిస్తున్నారు. కాలేజీ క్యాంపస్‌లో విద్యార్థులు తనని పాఠాలు చెప్పే అధ్యాపకురాలిగానే కాదు, 'అంతకు మించిన వ్యక్తి' అని కొనియాడుతారు. 'ఆమె చూపించే ప్రభావం పాఠాలకి మించి ఉంటుంది' అంటారు. 'ఎన్నో సమస్యల అడ్డుగోడలని బద్దలు చేయగల ఏకైక సాధనం విద్య' అని ఆమె నిరూపించింది అని అభివర్ణిస్తారు.

# ఆ గ్రామ జనాభా 1,500.. 3 నెలల్లో 27,000కుపైగా జననాలు!



ముంబై: ఆ గ్రామ జనాభా కేవలం 1,500. అయితే మూడు నెలల్లో 27,000కు పైగా జననాలు అక్కడ నమోదయ్యాయి. ఈ విషయం తెలుసుకుని అధికారులు షాక్ అయ్యారు. అతిపెద్ద జనన ధృవీకరణ పత్రాల స్కామ్ జరిగినట్లు గుర్తించారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నారు. మహారాష్ట్రలోని యావత్మల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అర్ని తహసీల్‌లోని షెందురుసాని గ్రామ పంచాయతీ జనాభా కేవలం 1,500. అయితే ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి నవంబర్ మధ్య కేవ లంమూడు నెలల్లోనే 27,397 జననాలు ఆ గ్రామంలో నమోదయ్యా యి. కాగా,ఈ విషయం తెలిసిజిల్లా ఆరోగ్యఅధికారులుషాక్ అయ్యా రు. ఆ గ్రామాన్ని సందర్శించారు. అసాధారణ రీతిలో నమోదైన జననాల ధృవీకరణ కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. దీంతో అతిపెద్ద జనన ధృవీకరణ పత్రాల స్కామ్ బయటపడింది. జనన, మరణ నమోదు వ్యవస్థ (సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్)ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేసినట్లు గుర్తించారు.

గ్రామ పంచాయతీ సీఆర్ఎస్ లాగిన్ ఐడీ ముంబైకి మ్యాప్ అయ్యిందని తెలుసుకుని అధికారులు షాక్ అయ్యారు. మరోవైపు జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కూడా పంచాయతీ శాఖ డిప్యూటీ సీఈవో ఆధ్వర్యంలో విచారణ కమిటీ ఏర్పాటు చేశారు. మూడు నెలల్లో నమోదైన 27,397 జననా లు, ఏడు మరణాలు గ్రామపంచాయతీ పరిధికి వెలుపలఉన్నట్లు ఆ కమిటీ నిర్ధారించింది. ఈ నేపథ్యంలో జిల్లా ఆరోగ్య అధికారి ఈ స్కామ్‌పై యావత్మల్ నగర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఐటీ చట్టంతోపాటుపలు సెక్షన్ల కింద కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బీజేపీసీనియర్ నేత కిరీట్‌సోమయ్య ఆ గ్రామాన్ని సందర్శి ంచారు. అక్కడ నమోదైన జననాల్లో 99 శాతం పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన వ్యక్తులవేనని తెలిపారు. ఈ నేపథ్యంలో సీఎం దేవేంద్ర ఫడ్నవిస్‌తో మాట్లాడినట్లు చెప్పారు. ఈ జననాల నమోదు లన్నీ రద్దు చేయాలని డిమాండ్ చేసినట్లు ఆయన వెల్లడించారు.

# విడదల అటు... రోజా ఎటూ



తిరుపతి, : ఏదైనా అధికారంలో ఉన్నప్పుడు ఏది చేసినా చెల్లుబాటు అవుతుంది. అధినేతకు ధిక్కారం ఉండదు. ఎదిరించేవారు అస్సలు ఉండరు. కానీ అది అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే. అధికారం కోల్పోయిన తరువాత విధేయత అనేది పక్కకు వెళ్ళిపోతుంది. రాజకీయం అంటే కేవలం అవసరం అన్నట్టు పరిస్థితి మారిపోతుంది. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి విషయంలో అదే జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన తర్వాత ఒక్కోనేత ఆ పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి అడుగులు వేసిన నేతలు సైతం జగన్మోహన్ రెడ్డిని విడిచిపెట్టి వెళ్ళిపోతున్నారు. ఆ పరిస్థితిని చూస్తున్న అధినేత జగన్మోహన్ రెడ్డి సైతం ఆశ్చర్యపోతున్నారు. గత కొద్దిరోజులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు మహిళ నేతలు అసలు తాడేపల్లి కి రావడం మానేశారట. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక రకమైన చర్చ అయితే జరుగుతోందిమాజీ మంత్రి ఆర్కే రోజా గురించి చెప్పనవసరం లేదు. సినిమాల ద్వారా ఆమె అందరికీ సుపరిచితురాలు. రాజకీయాల్లోకి వచ్చాక నిత్యం వార్తల్లో నిలిచేవారు. గట్టిగా ఉంటూనే తెలుగుదేశం పార్టీలో ప్రవేశించారు. కానీ అక్కడ సరిగ్గా రాణించలేకపోయారు. రెండుసార్లు టిడిపి తరఫున పోటీ చేసి ఓడిపోయారు. అయితే రాజశేఖర్ రెడ్డి ద్వారా కాంగ్రెస్ పార్టీలో చేరాలనుకున్నారు. ముఖ్యమంత్రిగా ఉండగా ఆయనను కలిశారు. అయితే కొద్ది కాలానికి రాజశేఖర్ రెడ్డి ప్రమాదంలో చనిపోయారు. దీంతో కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లకుండా జగన్ స్థాపించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2014 ఎన్నికల్లో తన చిరకాల వాంఛ అయినా ఎమ్మెల్యేగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టారు. అయితే ఇప్పుడు సొంత పార్టీ నేతలు నగిరి నియోజకవర్గంలో తనను ఇబ్బంది పెడుతున్నారని అధినేత జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కానీ జగన్ పట్టించుకోకపోవడంతో ఇప్పుడు తాడేపల్లి కార్యాలయం వైపు కూడా రావడం మానేశారు.రాజకీయంగా అదృష్టం అంటే మాజీమంత్రి విడదల రజనీది ఎందుకంటే పోటీ చేసిన తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. ఎమ్మెల్యే అయిన తొలిసారి మంత్రి పదవి కూడా చేపట్టారు. దీనికి ముమ్మాటికీ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన స్వేచ్ఛ, అవకాశం కారణం. అప్పటి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అనుచరురాలుగా, ద్వితీయ శ్రేణి నాయకురాలిగా ఉండేవారు రజని. కానీ ఏకంగా జగన్మోహన్ రెడ్డి ఆమెను పార్టీలోకి ఆహ్వానించి టికెట్ ఇచ్చారు. మంత్రి పదవి కూడా కల్పించారు.

# మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు లేని అదనపు ఫ్లోర్ ల నిర్మాణాలు!

హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు లేని అదనపు ఫ్లోర్ ల నిర్మాణాలు, సెల్లార్ లు, పార్కింగ్ స్థలాల్లో అక్రమ నిర్మాణాల వలన అపార్ట్మెంట్ ల లోని అనేక రకాలుగా ఇబ్బందులకు గురి అవుతున్నారని, కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్య వైఖరి పై లింగం పెల్లి అపార్ట్మెంట్స్ అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. లింగం పెల్లి రెసిడెన్షియల్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు యన్. విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన వినియోగదారుల చైతన్య సదస్సు లో వినియోగదారుల మండలి రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి, కంస్యూమర్స్ కాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి భీం రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. హబిటెంట్ అపార్ట్మెంట్ లో అనుమతి లేని ఆరవ ఫ్లోర్ వల్ల వాటర్ ట్యాంక్ కు బీటలు ఏర్పడి కూలిపోయే పరిస్థితి, లిఫ్ట్ సరిగా పనిచేయక పోవడం, అక్రమ నిర్మాణాల వల్ల ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ సంవత్సరాల కొలది పెండింగ్లో ఉంచడం, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేని క్రమంలో త్రాగునీటి చార్జీలు ఎక్కువగా చెల్లించడం జరుగుతున్న దని అపార్ట్మెంట్ వినియోగదారులు నేటి సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు. అపార్ట్మెంట్ లో అనుమతి లేని నిర్మాణం పై గత రెండుసంవత్సరాల క్రితం తేది 21-10-2023 నుండి ఇప్పటి వరకుశేర్ లింగంపల్లి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు 2012 ల ప్రకారం అనుమతులు పొందిన విధంగా నిర్మాణాలు జరగాలని, లేనట్లయితే అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు లు అందిన (15) రోజుల్లో అక్రమ నిర్మాణాలను కార్పొరేషన్ అధికారులు కూల్చి వేయాల్సి ఉంటుందని తెలిపారు.

Printed, Published, and Owned by KOKKU RAVI KUMAR Editor: KOKKU RAVI KUMAR, Praja Galam Telugu Daily, C/O: Lazaras, Flat No: 206, 2nd Floor, Produturi Apartment, Road No: 11, Gangasthan Phase-2, Goopanpally, PO:Nizamabad Rs, DIST: Nizamabad, Telanagana-503003. Printed at: Swetha Offset printers, H. No: 2-10-91 & 92, Weekly Bazar, Boi gally, Nizamabad, Telanagan-503001 Email: info.krknews.ravi@gmail.com